దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
బుధవారం , 17 - 12 -2025

సీరోల్ లో ఎన్నికల డ్యూటీకెల్లిన టీచర్స్‌కు టిఫిన్ పెట్టరా...?

భోజనం కూడా అయిష్టంగా తిన్నారని ఇబ్బంది పడ్డారని వెల్లువెత్తిన విమర్శలు.

తొలి సమయం, మహబూబాబాద్ డిసెంబర్ 16 :

మూడవ విడత స్థానిక ఎన్నికల్లో సెరోల్ మండలకేంద్రం లో డ్యూటీకి వెళ్ళిన ప్రభుత్వ టీచర్స్ కు ఉదయం టిఫిన్ పెట్టకుండా అధికారులు నిర్లక్ష్యం వహించడం వలన పలువురు టీచర్స్ ఇబ్బందులకు గురి అయ్యారు..బీపీ షుగర్ పెషేంట్స్ ఉంటారు అనే కనీసం ఆలోచన చేయకుండా డ్యూటీ కి వచ్చిన టీచర్స్ నిలక్ష్యం చేసారని విమర్శలు చేసారు, భోజనం కూడా తినడానికి బాగోలేదని అయిష్టంగా తిని వెళ్లారని పలువురు ఆరోపణలు చేసారు.. మొదటి విడత రెండవ విడత ఎన్నికల డ్యూటీ కి వెళ్ళిన టీచర్స్ కు అన్ని మండలాల్లో టిఫిన్, భోజన సౌకర్యం ఒకే విధానాన్ని పాటించలేదని ఆరోపించారు. కొన్ని మండలాలు టీచర్స్ బాగా చూసుకోగా, కొన్ని మండలాల్లో సరిగా భోజన సౌకర్యం లేదని, మరి ముక్యంగా సీరోల్ లో టీచర్స్ కు అసలు టిఫిన్ పెట్టకపోవడం పై సర్వత్రా విమర్శలు వినపడ్డాయి, కనుక భవిష్యత్తులో అన్ని మండలాల్లో ఒకే విదంగా భోజన టిఫిన్ సౌకర్యాలు కల్పించే విదంగా అధికారులు చొరువ తీసుకోవాలని టీచర్స్ అభిప్రాయాలు వ్యక్తం చేసారు.

విలేఖరి ముసుగులో బెదిరింపులకు పాల్పడిన నమస్తే తెలంగాణపత్రిక విలేఖరి అరెస్ట్

తొలి సమయం తొర్రూరు డిసెంబర్ 16

ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ ముసుగులో బాధితుల నుండి లక్ష రూపాయలు డబ్బులు వసూలు చేసిన విషయంలో ఈనెల 11వ తారీఖున కేసు నమోదు చేయగా %ూ% 1గా ఉన్న సిగ్నేచర్ స్టూడియో యాంకర్ జాటోత్ ఉపేందర్ ను ఇదివరకే రిమాండ్ చేయగా పరారీలో ఉన్న తొర్రూరు నమస్తే తెలంగాణ విలేకరి అయిన చెడుపాక పోల్ రాజు అనే వ్యక్తిని ఈరోజు ఉదయం అదుపులోకి తీసుకొని తొర్రూరు జె ఎఫ్ సి ఎం కోర్ట్ మేజిస్ట్రేట్ గారి ముందు హాజరుపరచగా నిందితునికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించడం జరిగింది. ఫ్లయింగ్ స్క్వాడ్ మరియు విలేకరులమని చెప్పి బెదిరింపులకు పాల్పడి పలు నేరాలు చేసిన పరారీలో ఉన్న నిందితులను కూడా త్వరలో అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరుగుతుంది .మరియు ఇట్టి కేసులో లోతైన విచారణ జరుపబడును. తొర్రూరు ఎస్సై జి ఉపేందర్ తెలిపారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

తొలి సమయం, ఇల్లందు డిసెంబర్, 16.

భద్రాద్రి కొత్తగూడెం ,జిల్లా ఎస్పీ. బి. రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలో వున్నా గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను సబ్ డివిజన్ పరిధిలో రేపు జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా కొనసాగాలని డి.ఎస్.పి తెలిపారు. ఎన్నికల నిర్వహణపై సమగ్ర పర్యవేక్షణలో భాగంగా ఇల్లందు మండలాల్లోని గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాలను సందర్శించి

ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది విధులు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలపై సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటర్లు క్యూలైన్‌ను తప్పనిసరిగా పాటిస్తూ, అనవసరంగా గుంపులుగా ఉండకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీస్పీ తెలిపారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా సమస్యలు లేదా అనుమానాస్పద ఘటనలు తలెత్తితే వెంటనే సమీప పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని డీస్పీ సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పూర్తై ఫలితాల వెల్లడి ముగిసే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భద్రతా చర్యలు నిరంతరంగా కొనసాగుతాయని డీఎస్పీ. చంద్రబాను స్పష్టం చేశారు.

శ్రీరంగాపూర్ 75 మంది పోలీసుల బందోబస్తు

తొలి సమయం శ్రీరంగాపూర్ డిసెంబర్ 16

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని జరుగుతున్న మూడో విడత ఎన్నికల పర్యవేక్షణలో 75 మంది పోలీసుల బందోబస్తు ఉందని మండల ఎస్సై హిమబిందు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికలపై కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని ఓటింగ్ జరుగుతున్న ప్రదేశాలలో 100 నుంచి 200 మీటర్ల వరకు ఇద్దరికీ మించి గుమ్మి కూడా రాదని. ఆమె హెచ్చరించారు. ఎన్నికల కోడును ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.